మహిళ ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 27 : మానసిక సమస్యలతో ఓ మహిళ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మడూరి అనంతలక్ష్మినాగదేవి (29) భర్తతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్‌నగర్‌లో నివసిస్తున్నది. గత పదేండ్లుగా మానసిక సమస్యలతో ఇబ్బం ది పడుతున్న ఆమె శుక్రవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కుమారుడు స్థానికులకు తెలుపడంతో స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, జనవరి 27 : గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పా టు చేసిన మూడు రంగుల జెండాకు ఉన్న రాడ్డును సాయంత్రం తీసి వేరే చోట పెడుతున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్‌వైర్లకు తగిలి షార్ట్‌సర్క్యూట్ గురై ఓ వ్యక్తి మృతి చెందిన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం వెలుగు లోకి వచ్చింది. ఎస్ఐ రాంనారాయణ కథనం ప్రకారం..కర్ణాటక రాష్ట్రానికి చెందిన కట్టమనేని రాజభక్షి(36) కొన్నేళ్ల కింద కుటుంబసభ్యులతో కలిసి నగరా నికి వలస వచ్చి దేవరాయంజల్‌లోని తిరుమల వెంచర్‌లో నివాసం ఉంటు న్నాడు. ఓ కంపెనీలో పని చేస్తూ కుటుం బాన్ని పోషిస్తు న్నాడు. కాగా, ఈనెల 26న తమ ఇంటి సమీపంలో జాతీయ జెండాను ఏర్పా టు చేశారు. సాయంత్రం దానిని తీసే క్రమంలో ఇనుపరాడ్డు పైనున్న విద్యుత్‌వైర్లకు తగలడంతో రాజ భక్షి అక్కడే కుప్పకూలి అపస్మారక స్థితి లోకి వెళ్లా డు. స్థానికులు హుటాహుటిన కొంపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలిం చగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య సయ్యద్ బిమ్మిల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతిలేని సెల్ టవర్లు తొలగించండి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, జనవరి 27 : జనావాసాల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన సెల్‌టవర్లను తొలగించాలని సంబంధిత అధికారులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి అంజయ్యనగ ర్‌లో ఇండ్ల మధ్యన సెల్ టవర్లు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహాయాదవ్ దృష్టికి తీసుకెళ్ల డంతో శనివారం వారు పర్యటించి సెల్ టవ ర్లను పరిశీలించారు. జనావాసాల మధ్య సెల్ టవర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరో గ్యాలపై ప్రభావం పడనున్నదని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన సెల్ టవర్లను సంబంధిత అధికారులు ఎందుకు తొలగించడంలేదని, అధికారుల పని తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సెల్ టవర్లను తొలగించాలని కూకట్ పల్లి డీసీ కృష్ణయ్య, టీపీవో సుస్మితలను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, తిరుపతిరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్లు ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఆందోళన చేస్తున్న స్థానికులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహ యాదవ్

క్రీడలతో మానసిక ప్రశాంతత

క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరు తుండటంతోపాటు సంపూర్ణ ఆరోగ్యవంతు లుగా తయారవుతారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ పరిధి రాజీవ్‌గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. యువత క్రీడల పట్ల దృష్టి సారిం చడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో రాజీవ్‌గాంధీనగర్ అధ్యక్షుడు అజీజ్, ప్రధాన కార్యదర్శి నరేశ్‌కుమార్, యూత్ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను నివారించండి

ప్రైమ్‌క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ పక్కన నిలిచిన మురుగునీటిని అధికారులతో కలిసి పరిశీలి స్తున్న కార్పొరే టర్ సుధాకర్ తదితరులు

దుండిగల్, జనవరి 27 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 19వ డివిజన్ పరిధి లోని ప్రైమ్‌క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ వాసులతో పాటు ఎస్‌కేకే ఎన్‌క్లేవ్, హై ల్యాండ్ హోమ్స్ వాసులను వేధిస్తున్న మురుగునీటి సమస్యను నివారించాలని స్థానిక కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజు అన్నారు. ఆయా కాల నీలు, అపార్ట్‌మెంట్ వాసుల విన్నపం మేరకు శనివారం కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రైమ్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ కాంపౌండ్ వాల్‌ను ఆనుకుని వెళుతున్న ఎస్‌డీపీ నాలా నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలువడంతో కాలు వలో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లు తున్నదని స్థానికులు వాపోయారు. తమ తాగునీటి సంపులోకి మురుగునీరు చేరడంతో తాగునీరు కలుషితమవుతుందన్నారు. మురు గునీరు నిలువడంతో దోమలు వృద్ధి చెందా యని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. నాలాలో మురుగునీరు నిలువకుండా చర్యలు చేపట్టా లని అధికారులకు సూచించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కార్పొరేషన్ డీఈ దాసయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్, మున్సి పాలిటీ శానిటేషన్ ఇన్‌చార్జి సుకృత, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు

ఇబ్బందుల్లేకుండా నిర్మాణాలు చేపట్టాలి

మారుతీనగర్ కాలనీలో రోడ్డు సమస్య వివరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మారుతీనగర్ రోడ్డు సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 27 : అంతర్గత రహదారుల ఇబ్బందులు తలెత్తకుండా నిర్మా ణాలు చేపట్టుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శని వారం ఆయన మసీద్‌బండ మారుతీనగర్ కాలనీలో తలెత్తిన అంతర్గత రోడ్డు సమస్యను టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మారుతీనగర్ కాలనీ-ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్‌కు మధ్య తలెత్తిన రోడ్డు సమ స్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసు కుంటామన్నారు. నిర్మాణ సంస్థ యాజ మాన్యం అంతర్గత రోడ్డుకు స్థలాన్ని వదిలి తమ నిర్మాణాలు చేపట్టాలన్నారు. పంచా యతీ లేఅవుట్ ప్రకారం నిర్మాణాలను కొనసా గించుకోవాలని, కోర్టులో స్టే ఆర్డర్ ఉండగా.. పనులు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా నిర్మాణాలు చేయవద్దన్నారు. నిర్మాణదారుల్లో సమన్వయ లోపం కారణంగానే ఇబ్బందులు ఎదురైనట్లు గుర్తించామని, సమస్యను సామరస్యంగా పరి ష్కరించుకునేందుకు ఇరువురు ముందుకు రావాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే..

అయోధ్య రామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా బాలరా ముని విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అపర్ణ సైబర్ జోన్ టవర్స్ నుంచి రంగ నాథ స్వామి దేవాలయం వరకు నిర్వహిం చిన శ్రీరామచంద్ర స్వామి శోభాయా త్రలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సి లర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ నేత శంభీపూర్‌కృష్ణ అన్నారు. మున్సిపా లిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రజలు శనివారం శంభీపూర్‌లోని శంభీపూర్‌కృష్ణ కార్యాలయం వద్ద కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్య క్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ ఆనంద్‌కు మార్ పాల్గొన్నారు.

– దుండిగల్, జనవరి 27

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అల్లాపూర్, జనవరి 27 : స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. శనివారం డివి జన్ పరిధి అజీజ్‌నగర్‌లో రూ.55 లక్షల వ్యయంతో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ స్టామ్ వాటర్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరి శీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాణ్య తా ప్రమాణాలు పాటించి త్వరితగతిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు మహ్మద్ మోయిజ్, మహ్మద్ చున్ను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

దుండిగల్, జనవరి 27 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువజన సంఘాలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు,సంక్షే మసంఘాల ప్రతినిధులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సమస్యలను పరి ష్కరించాలని కోరారు. స్పందించిన ఆయన సంబంధింత అధికారు లకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

పుస్తకావిష్కరణ

బొటానికల్ మిస్టరీగా రచయిత ఆనంద తుమ్రుగోటి రాసిన తొలి నవల 'గ్రీన్ అలిగియెంట్స్ అండ్ ది సీక్రెట్ ఆఫ్ ది పాయిజన్ గార్డె న్'ను హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించిన 'మీట్ మై బుక్' కార్యక్ర మంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రాన్యుల్స్ ఇండియా ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. వృక్ష ప్రపం చంలో తెలుసుకోవాల్సినవి, పంచుకోవాల్సినవి ఎన్నో కథలున్నాయని, అలాంటి ఓ అన్వేషణే ఈ నవల అని రచయిత ఆనంద తుమ్రుగోటి అన్నారు. *– కొండాపూర్*

ముగిసిన చిత్తారమ్మ జాతర

తొమ్మిదిరోజులపాటు వైభవంగా జరిగిన చిత్తారమ్మ జాతర శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, సభ్యులు పాల్గొన్నారు. *– దుండిగల్, జనవరి 27*

ముంపు నివారణకు వరద నీటి కాలువలు

ముంపును నివారించేం దుకు కాలనీల్లో వరద నీటి కాలువలు నిర్మిస్తున్నట్లు హైద ర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు అన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీటిని అందుబా టులోకి తీసుకువస్తున్నట్లు తెలి పారు. డివిజన్ పరిధిలోని జానకిరామ టవర్స్ వద్ద నిర్మాణంలో ఉన్న వరద నీటి కాలువ పనులను కార్పొరేటర్ శనివారం పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఇప్పటికే ముమ్మరంగా స్టామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణాలను చేపట్టామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, మహదేవ్, రాజేందర్, సురేశ్, ఆదినారా యణ, కిరణ్, నవీన్, శరత్, ప్రభాకర్, మణి కంఠ, సురేశ్ పాల్గొన్నారు.

– మియాపూర్, జనవరి 27

108 టెంకాయలతో మొక్కు చెల్లింపు

అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఎమ్మె ల్యేగా అరెకపూడి గాంధీ గెలుపు కోసం బీఆర్ ఎస్ నాయకులు ముధుకుమార్ ఉప్పు టూరి, శ్రవణ్‌కుమార్ మొక్కును శని వారం పూర్తి చేశారు. ఎమ్మెల్యే అరెక పూడి గాంధీతో కలిసి హనుమయ్యకు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించారు. ప్రజలకు మంచి చేసే నాయ కులకు ప్రజావరణ ఉంటుందని, భవిష్య త్తులో ఆయురారోగ్యాలతో మరింత సేవ చేసేలా ఆశీర్వదించాలంటూ హనుమ య్యను వేడుకున్నట్లు యువ నేతలు తెలి పారు. *– కొండాపూర్, జనవరి 27*

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కుత్బుల్లాపూర్, జనవరి 27 : మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ వెంక ట్‌రెడ్డి సూచించారు. శనివారం అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జీడి మెట్ల విలేజ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ విధులు.. నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి హాజరై విద్యార్థులకు పలు రకాల సూచనలు ఇచ్చారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో వచ్చిపోయే వాహనాలను జాగ్రత్తగా చూసుకొని రెడ్‌లైట్ సిగ్నల్ పడిన ప్పుడే పాదచారులతోపాటు ముందుకు సాగా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల అధ్యాపక బృందం, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలుండవు

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని మియా పూర్ ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ సూచిం చారు. అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు చోటుచేసుకుని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. మియా పూర్ ట్రాఫిక్ ఠాణా పరిధి లోని పలు ప్రభుత్వ పాఠశా లల్లో శనివారం ట్రాఫిక్ అవ గాహన సదస్సులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. *– మియాపూర్, జనవరి 27*

ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకే కృతజ్ఞత యాత్ర

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కృతజ్ఞత యాత్రకు విచ్చేసిన ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్లు

దుండిగల్, జనవరి 27 : తనను గెలిపిం చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకే 'కృతజ్ఞత యాత్ర' నిర్వహిస్తున్నట్లు కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధి, నిజాంపేట్ కార్పొరే షన్, 25వ డివిజన్ ప్రగతినగర్‌లో శనివారం జరిగింది. అనంతరం ఎన్టీఆర్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేండ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియో జకవర్గం పరిధిలోని ప్రతికాలనీ, బస్తీల్లో మెరు గైన వసతులు కల్పించామన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిం చినట్లు తెలిపారు. తనకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలు అందించిన ఈ ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా పనిచే స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజు యాదవ్, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్‌గోపాల్‌రెడ్డి, పలు వురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆ ర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26వ వసంతంలోకి ఇన్‌కాయిస్

బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందుకున్న విజేతలతో డా.పరుచూరి సుబ్బారావు, డా.టీఎం.బాలక్రిష్ణన్ నాయర్

దుండిగల్, జనవరి 27 : నగరశివారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ సమీపంలోని 'భారతజాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం'(ఇన్ కాయిస్) ఆవిర్భవించి ఈ ఏడాది ఫిబ్రవరి 3వ తేదీతో 25వసంతాలు పూర్తిచేసుకున్నది. సిల్వర్‌జూబ్లీ (1999-2024)వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు ఈనెల 24, 25 తేదీల్లో విద్యా వైజ్ఞానిక సంబంధిత పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో రాష్ట్రం లోని 28 విద్యాసంస్థల నుంచి 245 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 3-5 తరగతుల విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్, 6-8 తరగతుల వారికి క్విజ్, 9-12 తరగతుల విద్యార్థులకు సైన్స్ అండ్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించింది. బహుమతుల ప్రదానోత్సవా నికి గాంధీవైద్యశాల న్యూరోపతి మెడికల్ ఆఫీ సర్ డా.పరుచూరి సుబ్బారావు ముఖ్యఅతి థిగా, ఇన్‌కాయిస్ డైరెక్టర్ ఇన్‌చార్జి డా.టీఎం. బాలక్రిష్ణన్ నాయర్ గౌరవ అతిథులుగా హాజరై విద్యార్థులకు బహుమతులు, ధ్రువీక రణ పత్రాలు అందజేశారు.

యువత నైపుణ్యం పెంచుకొని స్థిరపడాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండలోని న్యాక్ నిర్మాణానికి న్యాక్ డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి, కలెక్టర్ హరిచందనతో కలిసి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మాదాపూర్, జనవరి 27 : యువత నైపు ణ్యతను పెంచుకొని జీవితంలో స్థిరపడాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండలోని ఐటీఐ ఆవరణలో రూ.20కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న న్యాక్ జిల్లా వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం బిల్డింగ్ నిర్మాణా నికి డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి, కలెక్టర్ హరి చందనతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. న్యాక్ స్కిల్ సెంటర్‌లో మూడు నెలల కాల వ్యవధితో నైపుణ్యాలు పెంచుకునే కోర్సులను ప్రవేశపె డుతున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత 5వ తరగతిగా పేర్కొంటూ 10వ, ఐటీఐ, పాలిటె క్నిక్, డిగ్రీ చదివిన వారు స్వల్పకాలిక కోర్సుల్లో నైపుణ్యాన్ని పొంది జీవితంలో స్థిర పడాలని చెప్పారు. కోర్సులు నేర్చుకునే వారు ఎలాంటి రుసుము చెల్లించనవసరంలేదని, బిల్డింగ్ పూర్తయిన అనంతరం హాస్టల్ వస తిని కల్పిస్తామన్నారు. కోర్సులకు చెందిన మరిన్ని వివరాలను న్యాక్ నల్గొండ జిల్లా ఏడీ రమేశ్ కుమార్ 96182 18230 గల నంబ ర్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బి.లక్ష్మా రెడ్డి, న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డి, నల్గొండ మున్సి పల్ చైర్మన్ రమేశ్ గౌడ్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ పర్హత్ ఫర్జానా తదిత రులు ఉన్నారు.

పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు

మాదాపూర్, జనవరి 27: మాదాపూర్‌లోని పలు ప్రాంతాల్లో ఫీడర్ మరమ్మతుల కార ణంగా విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఎల్క్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అయ్యప్ప సొసైటీ 11 కేవీ ఫీడర్ పరిధిలోని తాండా స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, సిక్ కాలనీ, సూర్య పేపర్ కార్యాలయం సమీపంతోపాటు రాజకాలనీలో మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయగా, హ్యుందాయ్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని జైన్ శంకర్ కన్‌స్ట్రక్షన్ సమీపంలో, తపస్వీ మోటార్స్, రెయిన్ బో హాస్పిటల్, జై హింద్ కాలనీ, యూసీవీ మోటార్స్ సమీపంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, మైహోం 11 కేవీ ఫీడర్ పరిధిలోని తాండాకమాన్ సమీపంలో, ప్లాట్ నంబర్ 213 నుంచి 169 వరకు, సీజీఆర్ స్కూల్ సమీపంలో చాపల పులుసు ఎదురుగా, ప్లాట్ నంబర్ 815 ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యు త్‌ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

హఫీజ్‌పేట్‌లో ...

హఫీజ్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో ఫీడర్ మర మ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నట్లు ఎల్క్ట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. హఫీజ్‌పేట్‌లోని సాయిరాంకాలనీ (జనప్రియ కాలనీ) 11 కేవీ ఫీడర్ పరిధిలోని హఫీజ్‌పేట్ ఇండస్ట్రీయల్ ఏరియా, భాను టౌన్‌షిప్, ప్రజయ్ సిటీ, సాయిరాం కాలనీ, ఓల్డ్ హఫీజ్‌పేట్, అపర్ణ విల్లాస్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

మార్తాండనగర్, మార్కెట్ ఫీడర్ పరిధిలో ...

హఫీజ్‌పేట్‌లోని మార్తాండనగర్ 11 కేవీ ఫీడర్, మార్కెట్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నట్లు ఎల్క్ట్రికల్ ఏఈ రాజేందర్ ప్రక టనలో తెలిపారు. మార్తాండనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ ప్రధాన రహదారి, ప్రేమ్ నగర్ బీ బ్లాక్, ప్రేమ్ నగర్ వెనకాల వైపు హనీఫ్‌కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయగా, మార్కెట్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని ప్రేమ్‌నగర్ వెన కాల, రోలింగ్ మెడాప్స్, సీఎం తోట వైపు, 100 ఫీట్ రోడ్డు కుడి, ఎడమ వైపు విద్యు త్‌ను తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయ నున్నట్లు తెలిపారు.

దుండిగల్‌లో...

దుండిగల్ :విద్యుత్‌వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లకొ మ్మల తొలగింపు, మొయింటెనెన్స్ పనుల కార ణంగా 33/11కేవీ బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్, 11కేవీ మీలినీయం ఫీడర్ పరిధిలోని మిలి నీయం ఇండస్ట్రీయల్ ఏరియా, గండిమైసమ్మ, ఎస్‌బీవీకే కన్వెన్షన్ ప్రాంతాల్లో ఉ.10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్న ఏఈ బి.సాయికిరణ్ తెలిపారు.

కొండాపూర్‌లో..

కొండాపూర్ : చందానగర్ వేమనకాలనీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు